క్లుప్తంగా

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి



మహబూబాబాద్ అర్బన్: ఇంటర్ పరీక్షలు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా రాయాలని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఇంటర్ పరీక్షపై అవగాహన కల్పించారు. అనంతరం మలబార్ గోల్డ్ ట్రస్ట్ నుంచి విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు.

బోనస్ డబ్బులు చెల్లించాలి

బయ్యారం: రైతులు విక్రయించిన వానాకాలం వరిపంట ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడారు. ధాన్యం విక్రయించి నెలలు గడస్తున్న ఇంత వరకు బోనస్ డబ్బులు ఖాతాల్లో జమ చేయకపోవటం వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

డోర్నకల్: మహబూబాబాద్ జిల్లాలో మిరప పంట అధికంగా సాగవుతున్నందున మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న డిమాండ్ చేశాడు. మండలంలోని వెన్నారం గ్రామంలో శనివారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. మిర్చికి కనీస మద్దతు ధర రూ.25వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాస్, ఉపేందర్, దేవేందర్, చిన్నవెంకన్న పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో ఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శిగా కంచ వెంకన్న



కేసముద్రం: ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శిగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంచ వెంకన్న ఎన్నికయ్యారు. శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో సంఘం జిల్లా ద్వితీయ మహాసభను నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి పాండురంగాచారి సమక్షంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా వేముల వీరేష్, ఉపాధ్యక్షుడిగా గద్దోజు రమేష్, సహాయ కార్యదర్శి మాచర్ల సత్యనారాయణ, కోశాధికారి బోల్లోజు రామ్మోహనాచారి ఎన్నికయ్యారు.

ఫర్నిచర్ బహూకరణ



కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు అదే గ్రామంలోని ఎస్.రాంచంద్రారెడ్డి మినరల్స్(క్రషర్ మిల్లు) యజమాని కె.విజయేందర్‌రెడ్డి శనివారం రూ.30వేల విలువైన ఫర్నిచర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బానోత్ శంకర్ నాయక్, ఏఏపీసీ చైర్మన్ రమణమ్మ, మేకల శ్రీనివాస్, సాయి, కృష్ణ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

నృత్య పోటీల్లో చిన్నారుల ప్రతిభ



మహబూబాబాద్ అర్బన్: ఇల్లెందులో శుక్రవారం నిర్వహించిన నృత్య పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి కనమర్లపూడి ఆనంద్ కుమార్తెలు ఖుషిఆనంద్, ఆరుషీ ఆనంద్‌లు ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచారు. బుల్లితెర నటీనటులు కార్తీక దీపం ఫేమ్ పరిటాల నిరూపం, మంజుల, బిగ్‌బాస్ ఫేమ్ మానస్ బహుమతులు అందజేశారు.

వీడ్కోలు

మరిపెడ రూరల్: పదో తరగతి విద్యార్థులకు మొదటి మెట్టని, విద్యార్థులు విజయం సాధించాలని ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మానేపల్లి ఉమేష్ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట హైస్కూల్ పదో తరగతి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉర్లుగొండ మహేష్, దిండిగాల సాయిబాబు, దండే ఉమేష్, బద్రి, రమేశ్ పాల్గొన్నారు.

వేసవి కాలం.. 'గృహజ్యోతి' భారం

- 200యూనిట్లు దాటితే వర్తించని పథకం
- విద్యుత్ పొదుపు పాటించాలని అధికారుల సూచన



నెహ్రూసెంటర్: వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో ఎండ వేడిమికి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేసవికాలం తాపం నుంచి తప్పించుకునేందుకు ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లను వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతూ వస్తుంది. జిల్లాలో గరిష్టంగా రోజుకు 4.51 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం 200యూనిట్ల వరకు జీరో బిల్లును అందజేస్తున్నారు. 200యూనిట్లు దాటితే బిల్లు భారం పడుతుంది. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 1,49,910 లబ్ధిదారులుండగా సుమారు రూ.3కోట్ల విద్యుత్ బిల్లులను ప్రభుత్వ చెల్లిస్తోంది. వేసవి దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరిగిపోవడంతో 200 యూనిట్లు దాటిన వారంతా బిల్లులు చెల్లించాల్సి వస్తుంది.

1,75లక్షల గృహ వినియోగదారులు

జిల్లాలో 1,75,226 గృహ విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. ఇందులో 1,49,010 గృహజ్యోతి పథకం లబ్ధిదారులు. గృహజ్యోతి లబ్ధిదారుల్లో ఫిబ్రవరి నెలలో 2082 మందికి 200 యూనిట్లు దాటగా వారికి బిల్లును అందజేశారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండలు పెరిగే అవకాశం ఉండగా అధికంగా విద్యుత్ వినియోగించే వారి సంఖ్య రెండు, మూడు నెలల్లో మరికొంత పెరగనుంది. ఉచిత విద్యుత్ దాటితే బిల్లులు చెల్లించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. విద్యుత్‌ను పొదుపు చేయడం ద్వారా బిల్లు భారం తగ్గనుంది.

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



ఎండాకాలం ఎండల వేడి నుంచి తట్టుకునేందుకు ఏసీలు, కూలర్లు వినియోగిస్తారు. అవసరమున్న సమయంలో వాడుకుంటూ విద్యుత్‌ను పొదుపు చేసుకోవాలి. గృహజ్యోతి లబ్ధిదారులు 200 యూనిట్లు దాటితే బిల్లు చెల్లించాల్సి వస్తుంది. వచ్చేది వేసవి కాలం కాబట్టి విద్యుత్ వినియోగం పెరగనుంది.

– జె.నరేష్, విద్యుత్‌శాఖ ఎస్ఈ

ఉద్యోగ భద్రత కల్పించాలి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న డ్రైవర్లు

నెహ్రూసెంటర్: ఆర్టీసీలోని హైర్ బస్సు(ప్రైవేట్ బస్సు) డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని హైర్ బస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్‌కు శనివారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాలీచాలని వేతనాలతో సంవత్సరాల తరబడి డ్రైవర్లు పని చేస్తున్నారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రావణ్, రవీందర్, మహేందర్, వెంకటేష్, కొమురవెల్లి, సతీష్, రాజు, ఎలేందర్, సాగర్ పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నెహ్రూసెంటర్: అమరవీరుల పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ చట్టంగా మారబోతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ అన్నారు. వర్గీకరణ పోరాట అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శేషం కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పడిశాల మహేందర్, అధికార ప్రతినిధిగా అంబాల కపిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నెల్లికుదురు: ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులుబాసిన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో శనివారం నిర్వహించారు. అమరులకు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకన్న, ఈశ్వర్, హరీశ్ పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్య తీసుకోవాలి



మాట్లాడుతున్న నాగార్జున, తదితరులు

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జాచేసి చేపల చెరువును ఏర్పాటు చేసుకున్న భూకబ్జాదారులపై చర్య తీసుకోవాలంటూ మండలంలోని తూర్పుతండా జీపీ శివారు చొల్లతండా గిరిజన రైతులు శనివారం నిరసన చేపట్టి ఆందోళన చేశారు. ఈసందర్భంగా గిరిజన రైతు నాగార్జున మాట్లాడుతూ.. చొల్లతండాలో గత ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల నిర్మాణానికి 6.10ఎకరాల ప్రభుత్వ భూమిని గిరిజనులకు కేటాయించారని తెలిపారు. ఆ భూమిని యథేచ్ఛగా కబ్జాచేసి చేపల చెరువును ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తండాలోని మహిళలు బహిర్భూమికి వెళ్లకుండా ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. తద్వారా భూకబ్జాదారులు మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెరువుల్లోని విద్యుత్ మోటార్లను వినియోగించి నిరంతరాయంగా నీటిని తోడి చేపల చెరువును నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూముల పర్యవేక్షణ జరిపి భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చేపట్టాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెహ్రూసెంటర్: విద్యుత్ లైన్లపై చెట్లు కొట్టిందుకు పాత బజారులో నేడు ఆదివారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ సంగీత శనివారం తెలిపారు. భవానినగర్, మథర్‌థెరిస్సా కళాశాల, ఫ్లెక్సీవర్ ఏరియా, గ్రెయిన్ మార్కెట్, శిఖార్‌ఖానాగడ్డ, సూర్య టాకీస్, మున్సిపల్ కార్యాలయం ఏరియా, పోలీస్ క్వార్టర్స్, హస్తినాపురం కాలనీ, గోపాలపురం కాలనీ పరిధిలో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాక్సినేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలి

మరిపెడ రూరల్: అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 16సంవత్సరాల వరకు పిల్లలకు, గర్భిణీలకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలివారిగూడెం గ్రామంలో నిర్వహించిన సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని శనివారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

బొలేరో, బైక్ ఢీ..

ఒకరికి గాయాలు..

మరిపెడ రూరల్: బొలేరో బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్‌పై వెళ్తున్న వంట మాస్టర్‌కు తీవ్రగాయాలు కాగా, పరిస్థితి విషమంగా ఉంది. ఈఘటన మరిపెడ మండల కేంద్రం శివారు బక్కరూప్లతండా సమీపంలోని ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బోట్యతండా గ్రామ పంచాయతీకి చెందిన ధర్మసోత్ నవీన్ వంట మాస్టర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోని మండల కేంద్రంలోని ఓ శుభకార్యానికి వెళ్లి వంట పనులు ముగించుకొని తిరిగి బైక్‌పై స్వగృహమైన బోట్యతండాకు వెళ్తున్నాడు. ఈక్రమంలో వరంగల్ నుంచి ఖమ్మం వైపుగా వెళ్తున్న బొలేరో, బైక్ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో బైక్ పైనుంచి రోడ్డుపై ఎగిరిపడిన వంట మాస్టర్ నవీన్ తలకు తీవ్రగాయాలై రక్తస్రావం అయింది. 108 వాహనం ద్వారా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. నవీన్ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. నవీన్‌కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

కారు, బొలేరో ఢీ..

కురవి: కారు, బొలేరో వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన శనివారం కురవి శివారులోని పెద్ద చెరువు కట్ట వద్ద 365 జాతీయ రహదారిపై జరిగింది. మరిపెడకు చెందిన గోపాల్‌రెడ్డితోపాటు మరొకరు కారులో మహబూబాబాద్ నుంచి మరిపెడకు వెళ్తున్నారు. మహబూబాబాద్‌కు చెందిన డీసీసీ బ్యాంకు బొలేరో వాహనం మరిపెడ నుంచి మహబూబాబాద్‌కు వస్తోంది. ఈక్రమంలో ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొని పల్టీకొట్టాయి. ఈఘటనలో ఎవరికి ప్రమాదం జరగలేదు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను పక్కకు నెట్టించారు.

పశువుల దొంగల అరెస్ట్..

డోర్నకల్: పశువులను దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను శనివారం డోర్నకల్ పోలీసులు అరెస్ట్ చేశారు. డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమ తెలిపిన వివరాల ప్రకారం.. బూరుగుపాడు గ్రామానికి చెందిన షేక్ జమాల్ తన వ్యవసాయ భూమి వద్ద కట్టేసిన గేదె, ఆవు, దూడ చోరీకి గురయ్యాయని గత నెల 21న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని విచారణ జరిపి దుబ్బతండాకు చెందిన భూక్యా మహేష్, బూరుగుపాడు గ్రామానికి చెందిన ముడి వీరబాబును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

హాల్‌టికెట్ పేరిట కళాశాలల దోపిడీ



మాట్లాడుతున్న సాయికుమార్

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టికెట్ పేరిట దోపిడీ చేస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ కళాశాలలో అడ్మిషన్ల సమయంలో విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, మాయమాటలు చెప్పి విద్యార్థులతో అడ్మిషన్లు చేయిస్తున్నారన్నారు. ఇప్పుడు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని బెదిరింపులు చేస్తున్నారన్నారు. అక్రమాలకు పాల్పడిన కళాశాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్, మహేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు కేలోత్ సాయి కుమార్ అన్నారు.

స్థానిక ఎన్నికల్లో సీపీఐకి అవకాశం ఇవ్వాలి

- పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



మాట్లాడుతున్న విజయసారథి

నెహ్రూసెంటర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐకి అవకాశం కల్పించాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కోరారు. పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం అజయ్‌సారథిరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐకి స్థానం కల్పించడం ద్వారా మరిన్ని ప్రజాఉద్యమాలు, అభివృద్ధి పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరిపెల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, చొప్పరి శేఖర్, నర్ర శ్రావణ్, ఎండి ఫాతిమా పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న శ్రీనివాస్

గార్ల: ఆరు గ్యారంటీలు పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయకుండా 50శాతం మంది రైతులకు మాత్రమే చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వెంకన్న, రమేష్, కృష్ణమూర్తి, భిక్షమయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

తక్షణమే ఎస్టీ వర్గీకరణ చేపట్టాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

గంగారం: ఎస్టీ వర్గీకరణ చేయాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్టీ జాబితాలో లంబాడీలను కలపడంతో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఆదివాసీలకు చెందాల్సిన లబ్ధి చెందడం లేదని, రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ, ఉపాధి పరంగా ఆదివాసీలు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. ప్రపంచ ఆదివాసీ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఈనెల 8న నిర్వహించే ఆదివాసీ మహిళా సంఘం మహాసభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బుర్ర యాదగిరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సువర్ణపాక వెంకటరత్నం చీమల శివకుమార్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వృద్ధుడి మృతి

మహబూబాబాద్ రూరల్: ఇంట్లోని ఫ్యాన్ పనిచేయడం లేదని కూలర్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుదాఘతానికి గురై వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కేవులతండా గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కేవులతండా గ్రామానికి చెందిన బాదావత్ మంజి(60) కూలర్‌కు మరమ్మతులు చేస్తుండగా కూలర్ వైర్లు మంజి కాలుపై పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరా జరిగి వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్యకు కౌసల్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జరిగిన సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

భూ రిజిస్ట్రేషన్‌పై గొడవ

నర్సింహులపేట: మండలంలోని గోపాతండా సమీపంలో వరంగల్–ఖమ్మం హైవేపై ఉన్న పెట్రోల్ బంక్‌కు లీజుకు ఇచ్చిన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారనే ఘటనపై శనివారం గొడవ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. గోపాతండాకు చెందిన అజ్మీర జగన్ అనే రైతు తనకున్న 401 సర్వే నంబర్‌లో 16గుంటల భూమిని 2019 జనవరిలో చుక్క వెంకన్న వ్యక్తికి బంక్ కోసం లీజుకు ఇచ్చారు. ఒక సంవత్సరం తరువాత అట్టి భూమిని ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం తెలిసింది. శనివారం బంక్ వద్దకు వెళ్లి గొడవ చేసి న్యాయం కోసం 100కు డయల్ చేసినట్లు బాధితుడు జగన్ తెలిపాడు. ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై మాలోతు సురేష్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

చట్ట విరుద్ధ దత్తత నేరం

తొర్రూరు: చట్ట విరుద్ధ దత్తత నేరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో అక్రమ దత్తతపై ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రాజు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర స్వామి, శ్రీనివాస్, ప్రేమ్‌చందర్ పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

తొర్రూరు: మామునూరులో విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షనీయమని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు బీజేపీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నాయకులు రంగు రాములు, రచ్చ కుమార్, కొలుపుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ క్లెయిమ్స్ విడుదల చేయాలి

నెహ్రూసెంటర్: కార్మికశాఖలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లెయిమ్స్ వెంటనే విడుదల చేయాలని, లేబర్‌కార్డు గుర్తింపులో వేలిముద్రను వెంటనే తీసివేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో శనివారం తాపీ కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంద శంకర్, ఎండి.పాష, బూర్గుల శ్రీను, వెలుగు శ్రావణ్, కొమ్ము యాకయ్య పాల్గొన్నారు.

చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి శాశ్వత చైర్మన్ దారా రజితను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విజయవంతం చేయాలి

డోర్నకల్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే పద్మశాలి సంఘం 8వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, అశోక్, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రెమ్యునరేషన్ చెల్లించాలి

నెల్లికుదురు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశాడు. ఈమేరకు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాలరాజుకు శనివారం వినతిపత్రం అందించారు.

'డ్రగ్స్‌తో జీవితాలు నాశనం'

మహబూబాబాద్ అర్బన్: చదువుకునే విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్తే జీవితాలు నాశనమవుతాయని షీటీం ఎస్సై ఆనందం అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నార్కోటిక్ డ్రగ్స్, సైకో ట్రాఫిక్‌పై విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై ఆనందం హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేశ్ పాల్గొన్నారు.

కాల్వలో కోళ్ల కళేబరాలు

కేసముద్రం: ఎస్సారెస్పీ కాల్వలో వరదనీటి ప్రవాహానికి పదుల సంఖ్యలో కోళ్ల కళేబరాలు కొట్టుకువచ్చిన సంఘటన మండలంలోని కల్వల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకుతుండడంతో గుర్తుతెలియని వ్యక్తులు కాల్వలో పడేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

కురవి: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు టెస్ట్‌లు ఉపయోగపడతాయని తెలిపారు.

ఏఐసీసీ నేతను కలిసిన నగేశ్

మహబూబాబాద్ రూరల్: ఏఐసీసీ నేత అజయ్ సింగ్ యాదవ్‌ను భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్ ఢిల్లీలో శనివారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని యాదవుల సమస్యలపై అజయ్ సింగ్ యాదవ్ తో మాట్లాడినట్లు నగేష్ యాదవ్ పేర్కొన్నారు.

సాగులో నూతన పద్ధతులపై అవగాహన

కేసముద్రం: కేసముద్రం మండలంలోని కల్వల రైతువేదిక భవనంలో, ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మల్యాల కేవీకే ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల వరంగల్‌కు చెందిన ఫైనలియర్ విద్యార్థులు వ్యవసాయంలో నూతన సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, ప్రదర్శనలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్తలు కిశోర్ కుమార్, ప్రొఫెసర్ యశస్విని, ఏఈఓ వెంకన్న, ఏఈఓలు పాల్గొన్నారు.

యాదవుల అభ్యున్నతికి తోడ్పాటునందించాలి

డోర్నకల్: యాదవుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటునందించాలని భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్‌యాదవ్ కోరారు. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ నేత అజయ్‌సింగ్‌యాదవ్‌ను భారత యాదవ సమితి ప్రతినిధులతో కలిసిన నగేష్‌యాదవ్ రాష్ట్రంలో యాదవుల పరిస్థితిని వివరించారు.

యూరియా ఇబ్బందులు తొలగించాలి

మరిపెడ రూరల్: యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రైవేట్ డీలర్లకు యూరియాను కేటాయించి, యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు.

ఎమ్మెల్సీ ఇవ్వాలి

దంతాలపల్లి: డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోట కింద ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో వారు మాట్లాడుతూ.. భరత్‌చందర్‌రెడ్డి మొదటి నుంచి పార్టీ కోసమే పని చేస్తున్నారన్నారు. పార్టీ ఆపద సమయంలో. పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీ గెలుపు కోసం కష్టపడిన సీనియర్ నాయకుడు అని తెలిపారు. త్వరలో నిర్వహించే ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఆయనకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సంపెట రాము, మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, షేక్ జానిపాషా, దుండి వెంకటేశ్వర్లు, బాలాజీ, అనంతుల రాములు, గుండగాని సైదులు, రవి, సోమన్న, రామ్‌రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మహబూబాబాద్ రూరల్: మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారుర. కార్యక్రమంలో హెచ్‌ఎం సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మచారి పాల్గొన్నారు.